ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170–9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170–9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

బుధవారం 10-06-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 359 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## 100కు చేరిన ఎబోలా మృతులు



2 లో

**న్యూస్ డెస్క్, 09 జూన్ (ఇది కద నిజం):** ఆఫ్రికాలో ఎబోలా మరణాలు 100 కు చేరాయి. ఆఫ్రికా దేశమైన డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎబోలా వైరస్ మహమ్మారి వేగంగా విస్తరిస్తోంది. అధికారిక గణాంకాల ప్రకార.. జూన్ 8 నాటికి అక్కడ ఎబోలా పాజిటివ్ కేసుల సంఖ్య 550కి చేరగా, ఇప్పటివరకు 101 మంది మరణించారు. కేవలం గత 24 గంటల్లోనే కొత్తగా 35 పాజిటివ్ కేసులు, 10 మరణాలు నమోదు కావడం వ్యాధి తీవ్రతను తెలియజేస్తోంది.

## అదనంగా రూ.25 లక్షలు

### మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తాం!



2 లో

**న్యూస్ డెస్క్, 09 జూన్ (ఇది కద నిజం):** విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం విశాఖపట్నంలో పర్యటించారు. విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన.. అక్కడి నుంచి నేరుగా నగరంలోని సెవెన్ హిల్స్ ఆస్పత్రికి వెళ్లి ప్రమాదంలో గాయపడిన కార్మికులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని.. మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు చేరుకున్న లోకేశ్.. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అధికారులతో సమావేశమై ప్రమాదానికి గల కారణాలపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి నారా లోకేశ్.. స్టీల్ ప్లాంట్‌లో ఇలాంటి ప్రమాదం జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## క్యూబాలో 150 ఏండ్లలోనే అత్యంత భారీ భూకంపం



2 లో

## ప్రయివేట్ స్కూళ్ల ఫీజులను నియంత్రించాల్సిందే : బీఆర్ఎస్ ధర్నా




2 లో

**న్యూస్ డెస్క్, 09 జూన్ (ఇది కద నిజం):** ప్రయివేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణపై బీఆర్ఎస్ నాయకులు భారీ ధర్నాకు దిగారు. హైదరాబాద్‌లోని లక్డీకాపూల్‌లో ఉన్న పాఠశాల విద్యాశాఖ సంచాలకుల ఆఫీసు ఎదుట బీఆర్ఎస్ నాయకుల నిరసనలు, నినాదాలతో హోరెత్తిపోతోంది. రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా పెరుగుతున్న ఫీజులను అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలమైందంటూ బీఆర్ఎస్ శ్రేణులు ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. తెలంగాణ విద్యా సంస్థల చట్టాన్ని తక్షణమే పూర్తి స్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఎన్నికల రిజర్వేషన్ల వివాదం

### పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో హింసాత్మక ఘర్షణల్లో 11 మంది దుర్మరణం



2 లో



**న్యూస్ డెస్క్, 09 జూన్ (ఇది కద నిజం):** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో హింసాత్మక ఘర్షణలు చోటు చేసుకున్నాయి. జూలై 27న జరగబోయే పిఓకే శాసనసభ ఎన్నికలలో, స్థానికేతర శరణార్థుల కోసం 12 సీట్లను రిజర్వ్ చేయాలని పాకిస్తాన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్థానిక ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనివల్ల తమ స్థానిక హక్కులు దెబ్బతింటాయని వారు ఆందోళన చెందుతూ నిరసనలకు పిలుపునిచ్చారు. 'జమ్మూ కాశ్మీర్ జాయింట్ అవామి యాక్షన్ కమిటీ' ఆధ్వర్యంలో ఉధృత నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో, గతంలో జరిగిన ఘర్షణల్లో మరణించిన ఒక నిరసనకారుడి అంత్యక్రియల వేళ హాస్పిటల్ వెలుపల గుమికూడిన వేలాది మందిపై పాక్ పోలీసులు, పారామిలటరీ దళాలు ఒక్కసారిగా తుపాకులతో విరుచుకుపడ్డాయి. ఈ దారుణ కాల్పులు, ఎదురుదాడి ఫలితంగా కనీసం 11 మంది (7 గురు పౌరులు, 4 గురు పోలీసులు) అక్కడికక్కడే మరణించగా, 70 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. అయితే మరణాల సంఖ్య మరింత ఎక్కువగా ఉండవచ్చని స్థానిక సంస్థలు ఆరోపిస్తున్నాయి.

# వైరల్ ఫీజుల వెనుక వాస్తవం!

- రూ.19 వేల ఫీజు వార్త వైరల్
- సోషల్ మీడియాలో ఫీజుల హడావిడి
- రాష్ట్రవ్యాప్త ఫీజు ఫిక్స్ కాలేదు
- వైరల్ జాబితాలో నిజం ఎంత?
- ప్రతి స్కూల్‌కు వేర్వేరు ఫీజులు
- ఒకే రూల్ అన్నది అపోహ
- ఫీజులు నిర్ణయించేది కమిటీ
- మౌలిక వసతులే కీలకం
- రికార్డులు చూసి ఆమోదం
- మూడేళ్లకు ఫీజు నిర్ణయం
- గ్రామీణ, నగర స్కూళ్లకు తేడా
- కొన్ని చోట్ల రూ.60 వేలకుపైగా
- వైరల్ ఫీజులు అందరికీ కావు
- నోటీస్ బోర్డుల్లో అసలు వివరాలు
- ఫీజు తెలుసుకోవాలంటే వెబ్‌సైట్ చూడాలి




**న్యూస్ డెస్క్, 09 జూన్ (ఇది కద నిజం):** తమిళనాడులోని ప్రైవేట్ పాఠశాలలు తమ ట్యూషన్ ఫీజు వివరాలను జూన్ 5వ తేదీ లోపు నోటీస్ బోర్డులపై, అధికారిక వెబ్‌సైట్లలో బహిరంగంగా ప్రదర్శించాలంటూ విద్యాశాఖ జారీ చేసిన తాజా ఉత్తర్వులు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీశాయి. ముఖ్యంగా మధ్యతరగతి, పేద విద్యార్థులకు మేలు చేస్తూ ప్రభుత్వం ఫీజులను అదుపులోకి తెచ్చిందనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో ఎల్‌కేజీ నుంచి 12వ తరగతి వరకు ఒక నిర్దిష్ట ఫీజు పట్టిక వైరల్‌గా మారింది. వీటి ప్రకారం ఐదో తరగతి లోపు రూ.19 వేల ఫీజు మాత్రమే వసూలు చేయాలని ఉంది. కానీ ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం ఒకే రకమైన ఫీజుల విధానాన్ని అమలు చేయబోతోందనే ప్రచారంలో అస్సలు నిజం లేదని స్పష్టం చేస్తున్నారు.

**ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్న ఫీజుల పట్టిక ఇదే..!**

ఎల్‌కేజీ, యూకేజీలకు రూ.16,640, ఒకటి నుంచి 5వ తరగతి వరకు రూ.18,635, 6 నుంచి 8వ తరగతి వరకు రూ.20,635, 9, 10వ తరగతులకు రూ.22,965 ఫీజును తమిళనాడు సర్కారు ఖరారు చేసిందని వార్తలు వైరల్ అవుతున్నాయి. అలాగే 11, 12వ తరగతులకు గాను రూ.25,825 ఫీజు మాత్రమే వసూలు చేయబోతున్నారంటూ ప్రచారం సాగుతోంది. ఇవే ఫీజులు రాష్ట్రంలోని ఏన్ని ప్రైవేటు బడులు, కాలేజీల్లో ఉంటుందని చెబుతున్నారు. కానీ దీంట్లో ఎంత మాత్రమూ నిజం లేదని నిపుణులు వివరిస్తున్నారు.

మిగతాది 2 లో..

## స్టీల్ ప్లాంట్ మృతులకు భారీ ఆర్థికసహాయం ప్రకటించిన డిప్యూటీ సీఎం పవన్



2 లో

**న్యూస్ డెస్క్, 09 జూన్ (ఇది కద నిజం):** విశాఖ స్టీల్ ప్లాంట్ లో మెటల్ లిక్విడ్ లాడిల్ పేలడంతో జరిగిన ప్రమాదంలో 8 మంది కార్మికులు చనిపోవడం బాధాకరమని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆస్పత్రుల్లో బాధితులను పరామర్శించిన అనంతరం.. స్టీల్ ప్లాంట్ కు వెళ్లిన ఆయన అక్కడ ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు.

## నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు.. విభజన హామీలపై చర్చ



2 లో

**న్యూస్ డెస్క్, 09 జూన్ (ఇది కద నిజం):** సీఎం చంద్రబాబు నాయుడు రెండ్రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. జూన్ 10, బుధవారం ఉదయం 11.30 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి స్పెషల్ ఫ్లైట్ లో ఢిల్లీకి బయల్దేరనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశానికి హాజరుకానున్నారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం



# స్టీల్ ప్లాంట్ మృతులకు భారీ ఆర్థికసహాయం ప్రకటించిన డిప్యూటీ సీఎం పవన్



**న్యూస్ డెస్క్, 09 జూన్ (ఇది కద నిజం):** విశాఖ స్టీల్ ప్లాంట్ లో మెటల్ లిక్విడ్ లాడిల్ పేలడంతో జరిగిన ప్రమాదంలో 8 మంది కార్మికులు చనిపోవడం బాధాకరమని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆస్పత్రుల్లో బాధితులను పరామర్శించిన అనంతరం.. స్టీల్ ప్లాంట్ కు వెళ్లిన ఆయన అక్కడ ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనపై ముగ్గురు వ్యక్తులతో కూడిన కమిటీ వేశామని, త్వరలోనే కమిటీ దీనిపై నివేదిక ఇస్తుందన్నారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధిత వ్యక్తుల చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. క్షతగాత్రులతో మాట్లాడినపుడు గతంలో ఇలాంటి ఘటనలు జరిగాయా అని అడగ్గా.. లేదని చెప్పారన్నారు. చైనా, ఫ్రాన్స్ వంటి దేశాల్లో కంపెనీల్లో ప్రమాదాలు జరిగాయి కానీ.. ఈ తరహా ప్రమాదాలు జరగలేదని తెలిసిందన్నారు. త్వరలోనే స్టీల్ ప్లాంట్ కార్మికులతో సమావేశమై.. వారి సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. ప్రతీ కార్మికుడు రిటైర్మెంట్ వరకూ స్టీల్ ప్లాంట్ క్వార్టర్స్ లోనే ఉండొచ్చన్నారు.

ప్రమాద ఘటనలో యాజమాన్యం నిర్లక్ష్యం ఎంతమేర ఉందన్నదానిపై విచారణ జరుగుతోందని పవన్ కల్యాణ్ తెలిపారు. యాజమాన్యాలు సేఫ్టీ ఆడిట్ ఎంతవరకూ చేస్తున్నాయి? చిన్న చిన్న లోపాలుంటే యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారా ? వయోలేషన్స్ పై యాక్షన్ తీస్కున్నారా? వయోలేషన్స్ ఉన్నాయని చెప్పినా ఎవరూ రెస్పాండ్ కాలేదని కార్మికులు చెప్తున్నారని పేర్కొన్నారు. వీటన్నింటిపై నేరుగా కార్మికులతోనే చర్చిస్తామని, ఒకరోజు వారితో సమావేశమవుతామని తెలిపారు. ప్రమాదంలో మరణించినవారిలో రెగ్యులర్ ఎంప్లాయిస్ కు రూ.1.72 కోట్లు, కాంట్రాక్ట్ కార్మికుడికి రూ.45.75 లక్షలు, మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు అందజేస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు.

# నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు.. విభజన హామీలపై చర్చ



**న్యూస్ డెస్క్, 09 జూన్ (ఇది కద నిజం):** సీఎం చంద్రబాబు నాయుడు రెండ్రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. జూన్ 10, బుధవారం ఉదయం 11.30 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి స్పెషల్ ఫ్లైట్ లో ఢిల్లీకి బయల్దేరనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశానికి హాజరుకానున్నారు. గురువారం.. రాష్ట్రపతి భవన్లో నిర్వహించే నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఉదయం 9.15 గంటలకు ఈ సమావేశం ప్రారంభమై.. సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగనుంది. ఈ సమావేశంలో త్వరలో జరగనున్న కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల పాత్ర, భవిష్యత్ రాజకీయ వ్యూహాలు, రాష్ట్రాల అభివృద్ధి ప్రణాళికలపై కూడా చర్చలు జరగనున్నట్లు సమాచారం. వీటితోపాటు ఏపీకి సంబంధించిన కీలక అంశాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులు, కేంద్ర సహాయ నిధులు, పెండింగ్ లో ఉన్న విభజన హామీలపై సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర అధినాయకత్వంతో చర్చించే ఛాన్సున్నట్లు తెలుస్తోంది.

# ఎన్నికల రిజర్వేషన్ల వివాదం

## పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో హింసాత్మక ఘర్షణల్లో 11 మంది దుర్మరణం

**మొదటి పేజీ తరువాయి**



ఈ హింసాత్మక ఘటనా పరిణామాల నేపథ్యంలో పాక్ ప్రభుత్వం ఆ ప్రాంతంలో మొబైల్ ఇంటర్నెట్ సేవలను పూర్తిగా నిలిపివేసి హై అలర్ట్ ప్రకటించింది. తమ కనీస అవసరాలైన గోధుమలు, విద్యుత్ సబ్సిడీలను పక్కనపెట్టి, తమ రాజకీయ హక్కులను కాలరాస్తూ పాక్ సైన్యం సామాన్య పౌరులపై బుల్లెట్ల వర్షం కురిపిస్తోందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్కడ శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడంతో బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలు తమ పౌరులెవరూ ప్రస్తుతానికి పిఓకే ప్రాంతంలో పర్యటించవద్దంటూ అత్యవసర 'ట్రావెల్ అడ్వైజరీ' (హెచ్చరికలు) జారీ చేశాయి. ఈ ఉద్రిక్తతల మధ్య జూన్ 9 (మంగళవారం) నాడు భారీ బంద్‌కు నిరసనకారులు పిలుపునివ్వడంతో అక్కడ తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# 100కు చేరిన ఎబోలా మృతులు

**మొదటి పేజీ తరువాయి**



ఈ కొత్త కేసులు అత్యధికంగా 'ఇటురి' ప్రావిన్స్‌లోనే వెలుగుచూస్తున్నాయి. కాంగోలో నెలకొన్న రాజకీయ అస్థిరత, స్థానిక సాయుధ గ్రూపుల ఘర్షణల వల్ల వైద్య సహాయం అందించడం, వ్యాధిని నియంత్రించడం అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలకు పెద్ద సవాలుగా మారింది. కాంగో సరిహద్దులు దాటి పొరుగు దేశమైన ఉగాండాలోనూ కొన్ని ఎబోలా కేసులు నమోదయ్యాయి.

కాంగో నుంచి ఉగాండాకు ప్రయాణించిన వారిలోనే ఈ ఇన్ఫెక్షన్ లక్షణాలు బయటపడటంతో వైరస్ ఇతర దేశాలకు వ్యాపించే ప్రమాదం పొంచివుంది. ఈ తీవ్ర పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఈ ఎబోలా వ్యాప్తిని 'అంతర్జాతీయ ఆరోగ్య అత్యవసర పరిస్థితి'గా ప్రకటించింది. ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న 'బుందిబుగ్యో' స్ట్రెయిన్‌కు మార్కెట్‌లో నిర్దిష్టమైన వ్యాక్సిన్ అందుబాటులో లేకపోవడం శాస్త్రవేత్తలను మరింత కలవరపెడుతోంది.

# ప్రయివేట్ స్కూళ్ల ఫీజులను నియంత్రించాల్సిందే : బీఆర్ఎస్ ధర్నా

**మొదటి పేజీ తరువాయి**





నిబంధనల ప్రకారం వెంటనే ప్రత్యేక ఫీజు నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేసి, ప్రైవేట్ స్కూళ్లు ఇష్టారాజ్యంగా పెంచుతున్న ఫీజులపై నియంత్రణ విధించాలని కోరారు.

డొనేషన్లు, రీ-అడ్మిషన్ ఫీజులు, ఇతర అదనపు రుసుముల పేరుతో ప్రైవేట్ యాజమాన్యాలు చేస్తున్న అక్రమ వసూళ్లను అరికట్టాలని స్పష్టం చేశారు. కొత్త విద్యా సంవత్సరం (2026-27) ప్రారంభమైన నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలలు ఏటా భారీగా ఫీజులను పెంచుకుంటూ పోతుండటంతో మధ్యతరగతి, పేద తల్లిదండ్రులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది. ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీపై ప్రభుత్వం తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# వైరల్ ఫీజుల వెనుక వాస్తవం! రూ.19 వేల ఫీజు వార్త వైరల్

**మొదటి పేజీ తరువాయి**




**ఒక్కో బడికి ఒక్కో ఫీజు..!**

నిజానికి తమిళనాడు స్కూల్ ఫీజు నిర్ధారణ కమిటీ పని తీరు పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఈ కమిటీ రాష్ట్రంలోని అన్ని స్కూళ్లకు కలిపి ఒకే జనరల్ ఫీజును ప్రకటించదు. దానికి బదులుగా తమిళనాడు ప్రైవేట్ పాఠశాలల చట్టం ప్రకారం.. ప్రతి విద్యా సంస్థను విడివిడిగా పరిశీలిస్తుంది. ఆయా పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు, వారు పెట్టే పెట్టుబడి, ఉపాధ్యాయుల జీత భత్యాల ఖర్చులు, స్కూల్ ఉన్న భౌగోళిక ప్రాంతం, రోజువారీ నిర్వహణ వ్యయాలను కమిటీ క్షుణ్ణంగా అంచనా వేస్తుంది. వీటి ఆధారంగానే ప్రతి పాఠశాలకూ ఫీజు నిర్మాణాన్ని కమిటీ ఖరారు చేస్తుంది.

ఈ వ్యవహారంలో కమిటీ ప్రధానంగా మూడు సూత్రాల ఆధారంగా పని చేస్తుంది. ప్రతీ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాల తమ సొంత ఆర్థిక రికార్డులను, తాము వసూలు చేయాలనుకుంటున్న ప్రతిపాదిత ఫీజుల వివరాలను కమిటీకి సమర్పించడం తప్పనిసరి. ఆ రికార్డులను తనిఖీ చేసిన తర్వాతే కమిటీ ఒక నిర్దిష్ట ఫీజు కాలక్రమాన్ని ఆమోదిస్తుంది. ఇది వరుసగా మూడు విద్యా సంవత్సరాల పాటు చెల్లుబాటు అవుతుంది. అలాగే 2026--27 విద్యా సంవత్సరానికి గానూ కమిటీ ఆమోదించిన వివరాలను పరిశీలిస్తే.. ఒకే తరగతికి స్కూళ్లను బట్టి ఫీజుల్లో భారీ వ్యత్యాసాలు ఉన్నాయి. కొన్ని చిన్న గ్రామీణ ప్రాంతాల్లోని ప్రైమరీ స్కూళ్లకు వార్షిక ఫీజు రూ. 10,000 లోపే ఉండగా.. అదే క్లాసు చదివేందుకు నగరాల్లోని ప్రముఖ మెట్రిక్యులేషన్ స్కూళ్లలో ఫీజు రూ. 60,000 దాటింది.

**సర్కారు ఏ బడికి ఎంత ఫీజు పెట్టిందో ఇలా తెలుసుకోవచ్చు..!**

ప్రస్తుతం ప్రచారంలో ఉన్న ఫీజులు.. ఉదాహరణకు ఎల్‌కేజీకి రూ. 16,640, ఇంటర్‌కు రూ. 25,825 ఏదైనా ఒక నిర్దిష్ట పాఠశాలకు కమిటీ కేటాయించినవి మాత్రమే అయి ఉండవచ్చని.. అంతే తప్ప అది రాష్ట్రవ్యాప్త నిబంధన కాదని నిపుణులు తేల్చారు. మరోవైపు కమిటీ ద్వారా ఏ స్కూల్‌కు ఏ ఫీజు అయితే ఆమోదించబడిందో.. ఆ నిర్దిష్ట వివరాలను మాత్రమే సదరు పాఠశాల యాజమాన్యం తమ నోటీస్ బోర్డులపై, వెబ్‌సైట్లలో ఉంచాలని ప్రైవేట్ పాఠశాలల డైరెక్టరేట్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. కాబట్టి ఒక పాఠశాల నోటీస్ బోర్డుపై ఉన్న ఫీజులు కేవలం ఆ సంస్థకు మాత్రమే వర్తిస్తాయి. అదే వీధిలో ఉన్న మరో స్కూల్‌కు కమిటీ పూర్తిగా భిన్నమైన ఫీజులను ఆమోదించి ఉండవచ్చు. తల్లిదండ్రులు తమ పిల్లలు చదివే నిర్దిష్ట విద్యాసంస్థకు ప్రభుత్వం ఆమోదించిన అసలు ఫీజు ఎంతో తెలుసుకోవడానికి జిల్లా వారీగా ఉన్న వివరాలను ఫీజు కమిటీ అధికారిక వెబ్‌సైట్ https://tnfeecommittee.com/fees28.php?city=Chennai ద్వారా నేరుగా సరిచూసుకోవచ్చని అధికారులు సూచించారు.

# 'కాక్రోచ్'కు పోటీగా దేశంలో కొత్త పార్టీ అనౌన్స్ చేసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి



**న్యూస్ డెస్క్, 09 జూన్ (ఇది కద నిజం):** దేశ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సోషల్ మీడియాలో కాక్రోచ్ జనతా పార్టీ సంచలనం సృష్టిస్తున్న వేళ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ మార్కండేయ కాట్జూ సరికొత్త రాజకీయ పార్టీని ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు.'ఇష్క్ కరో పార్టీ' పేరుతో ఆయన సరికొత్త రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించారు. ఇది కేవలం వ్యంగ్యంగా పెట్టిన పేరు కాదని.. దేశాన్ని పీడిస్తున్న నిరుద్యోగం, పేదరికం, బాలల్లో పౌష్టికాహార లోపం వంటి తీవ్రమైన సమస్యలపై పోరాడటమే ఈ పార్టీ ముఖ్య ఉద్దేశమని ఆయన ఎక్స్ వేదికగా వివరించారు.

'వాలెంటైన్స్ డే' తరహా ప్రేమ వ్యవహారం కాదు:

'ఇష్క్ కరో పార్టీ' పేరుతో రాజకీయం ప్రారంభించిన కాట్జూ ఈ విచిత్రమైన పేరు వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కొత్తగా స్థాపించబడిన 'ఐకేపీ' (ఇష్క్ కరో పార్టీ) ఒక జోక్ అని, లేదా యువతీ యువకుల మధ్య ప్రేమను ప్రోత్సహించే ఒక రకమైన వాలెంటైన్స్ డే తరహా ప్రేమ వ్యవహారం కాదని, దేశంలోని విభిన్న వర్గాల మధ్య ఐక్యతను పెంపొందించే సామాజిక తత్వమని ఆయన వివరించారు. ప్రజలందరూ తమ విభేదాలను పక్కనబెట్టి ఒకటైనప్పుడే దేశ సమస్యలు అంతమవుతాయని ఆయన పేర్కొన్నారు. కాగా, ఈ కొత్త పార్టీలోకి రావాల్సిందిగా తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మోయిత్రాకు కాట్జూ బహిరంగంగా ఆహ్వానం పలికారు. ప్రస్తుతం కుల, మత, జాతి ప్రాతిపదికన విభజించబడిపోయామని ఈ చెడును ఎదుర్కొని, మన ప్రజలలో ఐక్యతను పెంపొందించడమే ఐకేపీ లక్ష్యం అన్నారు. కుల, మత, జాతి భేదం లేకుండా మన ప్రజలందరి పట్ల మనకు ప్రేమ (ఇష్క్) ఉండాలని అప్పుడే మన ప్రజలను వారి దయనీయ దుస్థితి నుండి విముక్తి చేయడానికి, ఆధునిక భావాలు గల నాయకుల నేతృత్వంలో మనం ఒక గొప్ప ప్రజా పోరాటాన్ని (జన సంఘర్ష్) చేయగలమన్నారు. ఈ మహత్తర కార్యంలో ఐకేపీ భారత ప్రజలకు మార్గనిర్దేశం చేస్తుందని అదే దీని లక్ష్యం అని తెలిపారు.. ఐకేపీలో చేరడానికి ఆసక్తి ఉన్నవారు ishqkaroparty@gmail.com ను సంప్రదించాలని తెలిపారు. ఇష్క్ కరో పార్టీ పేరు మార్చాలని నెటిజన్లు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కాట్జూ పేరు మార్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

కాక్రోచ్ పార్టీ తీరుపై కాట్జూ విమర్శలు:

ఇటీవల నీట్ పరీక్షల వివాదంపై జూన్ 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 'కాక్రోచ్ జనతా పార్టీ', దాని వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే పెద్ద ఎత్తున నిరసన చేపట్టిన వ్యూహాలను కాట్జూ తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న సీజేపీ పార్టీ డిమాండ్ అర్థరహితమన్నారు. ఒకవేళ ఆయన రాజీనామా చేసినా, మరో మంత్రి వస్తారని. తాంతో వ్యవస్థలో వచ్చే మార్పు ఏముంటుందని ప్రశ్నించారు.

# అదనంగా రూ.25 లక్షలు.. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తాం!

**మొదటి పేజీ తరువాయి**



మృతుల కుటుంబాలకు ఇప్పటికే ప్రకటించిన పరిహారంతో పాటు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి అదనంగా ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని లోకేశ్ తెలిపారు. అలాగే మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాల్లోని పిల్లల భవిష్యత్తు బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. కార్మికులకు భరోసా కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని మంత్రి చెప్పారు.

ప్రమాదంపై మాట్లాడిన నారా లోకేశ్.. ఉక్కు తయారీ ప్రక్రియలో ఎలాంటి వైఫల్యం లేదని, కెమికల్ రియాక్షన్లలో కూడా లోపాలకు అవకాశం కనిపించలేదని తెలిపారు. అయితే ప్రమాదం ఎందుకు జరిగిందన్న విషయం ఇప్పటికీ సిబ్బందికి, యాజమాన్యానికి పూర్తిగా అర్థం కాలేదన్నారు. ప్రమాదానికి అసలు కారణాలు వెలుగులోకి వస్తే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. స్టీల్ ప్లాంట్ ఆర్థిక పరిస్థితులపై కూడా లోకేశ్ స్పందించారు. ఒకప్పుడు లాభాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను గత ప్రభుత్వాల నిర్ణయాలు నష్టాల బాట పట్టించాయని విమర్శించారు. మృతుల అంత్యక్రియలు పూర్తయిన తర్వాత వారి కుటుంబాలను వ్యక్తిగతంగా కలిసి అవసరమైన సహాయంపై చర్చిస్తామని తెలిపారు.

విపత్తు బాధితులను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం కేవలం పరిహారం ప్రకటించి మరిచిపోయే విధానం అనుసరించదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఎల్జీ పాలిమర్స్ ప్రమాద బాధితుల కోసం ట్రస్ట్ ఏర్పాటు చేసినది కూడా ఎన్డీఏ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ప్రమాదం జరిగిన ఆరు గంటల్లోనే కేంద్ర మంత్రి కుమారస్వామి ప్లాంట్‌ను సందర్శించారని చెప్పారు. బాధిత కుటుంబాలకు అవసరమైన ప్రతి సహాయం అందిస్తామని, తమ బాధ్యతను పూర్తిగా నిర్వర్తిస్తామని నారా లోకేశ్ హామీ ఇచ్చారు.

# 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**న్యూస్ డెస్క్, 09 జూన్ (ఇది కద నిజం):** రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇవాళ సచివాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ఇన్ని టన్నుల ధాన్యం సేకరణ దేశంలోనే సరికొత్త రికార్డు అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రూ.35,077 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. మొత్తం 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్థానికంగ ధాన్యం కొనుగోళ్లు జరిగాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 65.91 లక్షల ఎకరాల్లో 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పడిందన్నారు. అయితే, 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాలని కేంద్రం చెప్పిందని. తాము 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. మరో లక్ష మెట్రిక్ టన్నులు వారంలో వస్తాయని అన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే వరిలో 61 శాతం తెలంగాణ నుంచే అని తెలిపారు. ఇక ప్రక్క రాష్ట్రం ఏపీ 25 లక్షల మెట్రిక్ టన్నుల వరి మాత్రమే కొనుగోలు చేసిందని వివరించారు. యాసంగి పంటలో పక్క రాష్ట్రాలు అన్ని తమ కన్నా తక్కువ పంటలను కొనగోలు చేశాయని తెలిపారు.

మా కంటే బీఆర్ఎస్, బీజేపీ తక్కువే..

ధాన్యం కొనుగోలు ద్వారా మహిళా సంఘాలు, పీఏసీఎస్‌లను బలపరుస్తున్నామని మంత్రి ఉత్తమ్ అన్నారు. మహిళా సంఘాల ద్వారా 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయించి వారికి రూ.171 కోట్లు ఇచ్చామని తెలిపారు. పీఏసీల ద్వారా 90 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోల్లు జరగాయని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తమ కన్నా తక్కువ ధాన్యం కొనుగోలు సేకరించిందని, బీజేపీ పాలిత రాష్ట్రంలో కూడా ఇంత వరి సేకరణ చేయలేదని అన్నారు. పదేళ్లలో ధాన్యం కొనగోళ్లలో బీఆర్ఎస్ రైతలకు రూ.1.35 లక్షల కోట్లు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో రూ.లక్ష కోట్లు ఇచ్చిందని, మళ్లీ తమపైనే అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# క్యూబాలో 150 ఏండ్లలోనే అత్యంత భారీ భూకంపం.. ఇరాన్‌లోనూ!



**న్యూస్ డెస్క్, 09 జూన్ (ఇది కద నిజం):** ఫిలిప్పీన్స్‌ను భారీ భూకంపం వణికించిన 24 గంటల్లోనే క్యూబా, ఇరాన్‌లోనూ భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దక్షిణ ఇరాన్‌లోని హోర్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లో 5.0 తీవ్రతతో భూకంపం సంభవించింది. అదే క్యూబాలో రిక్టర్‌స్కేలుపై 6.1 తీవ్రత నమోదైంది. గత 150 ఏండ్లలో ఆ ప్రాంతంలో సంభవించిన అత్యంత శక్తివంతమైన భూకంపంగా దీన్ని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

భూకంప కేంద్రం క్యూబా పశ్చిమ ప్రాంతంలోని మంటువా పట్టణానికి వాయవ్య దిశలో సుమారు 104 కి.మీ.దూరంలో, భూమికి 26కి.మీ.లోతులో నమోదైందని అమెరికా భూగర్భ సర్వే సంస్థ వెల్లడించింది. సాధారణంగా టెక్టానిక్ ప్లేట్ల సరిహద్దుల్లో పెద్ద భూకంపాలు సంభవిస్తుంటాయి.. అయితే ఈసారి ప్లేట్ల అంతర్గత ప్రాంతంలోనే ఈ భూకంపం సంభించిందని శాస్త్రవేత్తలు ఆశ్యర్యం వ్యక్తం చేశారు. అయితే ఎలాంటి ప్రాణనష్టం, భారీ ఆస్తి నష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. మియా

ఈ భూకంప ప్రభావం కారణంగా క్యూబాతో పాటు కరీబియన్ ప్రాంతం, మెక్సికో గల్ఫ్, అమెరికాలోని ఫ్లోరిడా సహా పలు ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. మియామి, ఫోర్ట్ లాడర్‌డేల్, ఆర్లాండో, ఉత్తర ప్రాంతాల వరకు ప్రకంపనలు నమోదయ్యాయి. వీటి కారణంగా పలు ప్రభుత్వ కార్యాలయాలను ముందస్తు జాగ్రత్తగా ఖాళీ చేయించారు. రెండు ఎలివేటెడ్ కమ్యూటర్ రైలు సర్వీసులను తాత్కలికంగా నిలివేశారు. మెక్సికోలోని యుకటాన్ ద్వీపకల్పం, కాంకూన్, ప్లలాయా డెల్ కార్మెన్, టులుం వంటి పర్యాటక ప్రాంతాల్లోనూ భూప్రకంనలు కనిపించారు.

ఇరాన్‌లో 5.0 తీవ్రతతో భూకంపం

ఇరాన్‌లో మంగళవారం తెల్లవారుజామున 5.0 తీవ్రతతో భూంకంపం సంభవించింది. హోర్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని నర్గాజ్ సమీపంలో 22కి.మీ. లోతులో భూకంప కేంద్రాన్ని అధికారులు గుర్తించారు. ఈ ప్రకంపనల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

## నవాబ్‌పేట్‌లో సీసీ రోడ్లను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



ఇది కద నిజం, నవాబుపేట్ :నవాబుపేట్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను మాజీ శాసనసభ్యులు కే.ఎస్. రత్నం, గ్రామ సర్పంచ్ గాజులగూడెం నరసింహ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పత్తేపురం ప్రభాకర్ రెడ్డితో కలిసి ఘనంగా ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే కే.ఎస్. రత్నం ప్రత్యేక సహకారంతో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈ మండలానికి మొత్తం రూ. 1,30,00,000 (కోటి ముప్పై లక్షలు) మంజూరు చేయగా, అందులో భాగంగా నవాబ్‌పేట్ గ్రామానికి కేటాయించిన రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ నిధులు మంజూరు చేసినందుకు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి నాయకులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ శ్రీశైలం, గ్రామస్తులు కల్యాణ్ రావు, జైపాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, బాలరాజు, కాంటెస్టెడ్ సర్పంచ్ మణికంత, లక్ష్మణ్, మండల అధ్యక్షులు చంద్రకాంత్, గాలయ్య, మహేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ మండలంలో రైల్వే అండర్ బ్రిడ్జిల కొరకు ఉమ్మడి తనిఖీలు



ఇది కద నిజం, కాగజ్‌నగర్, జూన్ 9: దక్షిణ మధ్య రైల్వే సంస్థ ఆధ్వర్యంలో రైల్వే లైన్ విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా లెవల్ క్రాసింగ్ వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, రోడ్డు అండర్ బ్రిడ్జిల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మంగళవారం కాగజ్‌నగర్ మండల పరిధిలోని దుర్గానగర్ – వేంపల్లి గ్రామాల మధ్య KM. 195/29–31 వద్ద గల LC. 79 లెవెల్ క్రాసింగ్ వద్ద, అలాగే చింతగూడ గ్రామంలో KM. 200/29–31 వద్ద గల LC. 78 లెవెల్ క్రాసింగ్ వద్ద ప్రతిపాదిత రోడ్డు అండర్ బ్రిడ్జిల నిర్మాణానికి సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఉమ్మడిగా జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఈ సంయుక్త తనిఖీ కార్యక్రమంలో రైల్వే రోడ్డు సెక్టార్ ప్రాజెక్టు సీనియర్ సెక్షన్ ఇంజనీర్లు సామ్రాట్ రాయ్, సుదర్శన్, భూసేకరణ నిపుణులు పి. దేవరాజు, డిప్యూటీ తహసీల్దార్ పి. సరిత, ల్యాండ్ సర్వేయర్, అటవీ శాఖ ఎఫ్ఆర్ఓ కె. లక్ష్మీనారాయణ, ఆర్అండ్‌బీ ఏఈఈ క్రాంతి, మిషన్ భగీరథ డీఈఈ ఎం. పృథ్వీరాజ్, పంచాయతీ రాజ్ జూనియర్ అసిస్టెంట్ ఎ. సాయికుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు దుర్గానగర్, వేంపల్లి, చింతగూడ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని బ్రిడ్జిల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను, క్షేత్రస్థాయి పరిస్థితులను అధికారులకు వివరించారు. ఈ అండర్ బ్రిడ్జిల నిర్మాణంతో స్థానిక గ్రామస్తులకు రైల్వే గేట్ల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోనున్నాయి.

## కోర్టు తీర్పుతో హర్షం

**2 పడకల ఇళ్ల లబ్ధిదారులకు ఊరట**

**హై కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ సంతోషాలు పంచుకున్న లబ్ధిదారులు**



ఇది కద నిజం, చార్మినార్, జూన్ 9 పేదల సొంతింటి కలను నిజం చేయడానికి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కాని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లను అందిస్తే క్రెడిట్ బిఆర్ఎస్కు పోతుందనే అనుమానంతో పేదల ఆశలపై నీళ్లు చల్లింది. సొంతిల్లు పొందాలనే లబ్ధిదారులు న్యాయస్థానం మెట్టెక్కారు. దీంతో భాదితులకు భారీ ఊరట లభించింది. లబ్ధిదారులను గుర్తించిన ప్రభుత్వం వెంటనే వారికి కెటాయించిన ఇళ్లను అందించాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో లబ్దిదారులు హై కోర్టు తీర్పును స్వాగతిస్తూ హై కోర్టు వద్ద అభినందనలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులు మాట్లాడుతూ పేదల సొంతిళ్లు పొందాలనే ఆకాంక్షతో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెవిన్యూ అధికారులకు తమ ధరఖాస్తులను అందించామని తెలిపారు. అందులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లబ్దిదారులను గుర్తించి లిస్టు తయారు చేశారు. అంతలోనే ఎన్నికలు రావడంతో అధికార మార్పితో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గుర్తించిన లబ్దిదారులకు ఇళ్లను అందిస్తే క్రెడిట్ బిఆర్ఎస్కు వెళ్తుందని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం లబ్దిదారులకు ఇళ్లను అందించకుండా కాలయాపన చేసిందన్నారు. దీంతో హై కోర్టును ఆశ్రయించడంతో మాకు న్యాయం జరిగిందని హర్షం వ్యక్తంచేశారు.





## పత్తికుంట చెరువు అభివృద్ధి కొరకు జోనల్ కమిషనర్‌కు భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి వినతి

ఇది కద నిజం,రాజేంద్రనగర్, జూన్ 9: రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని పత్తికుంటను సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేయాలని భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి సెంట్రల్ కమిటీ మెంబర్ నారగూడెం మల్లారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాజేంద్రనగర్ జోనల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ప్రతి ఏటా ఇక్కడ జరిగే నిమజ్జన వేడుకలకు రాజేంద్రనగర్, కిస్మత్‌పూర్, బండ్లగూడ, హైదర్‌గూడ, ఉప్పర్‌పల్లి, అత్తాపూర్, ప్రేమావతిపేట్, శివరాంపల్లి, కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లితో పాటు చంద్రయాన్‌గుట్ట, కార్వాన్, తాళ్లగడ్డ, లంగర్‌హౌస్, ఇటు మొయినాబాద్, శంకరపల్లి మండలాల పరిసర ప్రాంతాల నుండి దాదాపు 20,000కు పైగా చిన్న, పెద్ద గణనాథుల విగ్రహాలు తరలివస్తాయని కమిటీ ప్రతినిధులు జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. విగ్రహాల సంఖ్య భారీగా పెరుగుతుండటంతో చెరువులో పూర్తిగా నిమజ్జనం కాక పైకి తేలుతున్నాయని, దీనివల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా పత్తికుంట చెరువులో నిమజ్జనానికి అనుకూలంగా ఉండేలా 150 ఫీట్ల పొడవు, 50 ఫీట్ల వెడల్పు, 20 ఫీట్ల లోతుతో ఒక పెద్ద గుంతను తవ్వించాలని కోరారు. అలాగే ఏకకాలంలో మూడు భారీ క్రేన్లు నిలబడేలా పటిష్టమైన రిటైయినింగ్ వాల్, ప్లాట్‌ఫామ్ నిర్మాణం చేపట్టి నిమజ్జనానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని అధికారులను వేడుకున్నారు. వినతి పత్రం స్వీకరించిన అనంతరం జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ సూపరింటెండెంట్ ఇంజనీర్ నరేందర్ గౌడ్, డి.ఇ యాదయ్య, ఏ.ఇ. నర్సింహా మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ ఆనంద్‌లతో కలిసి ఉత్సవ సమితి నాయకులు పత్తికుంట చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు పొన్నమోని మల్లేష్ యాదవ్, డొప్ప సత్యనారాయణ ముదిరాజ్, సాబాధ విజయ్ కుమార్, విక్రమ్ చారి, సాయితేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## బడిబాట విజయవంతం చేయాలి: ఎంఈవో దేవి సింగ్

ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జూన్ 9: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మంగళవారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) దేవి సింగ్ మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా నిర్వహించి విద్యార్థుల నమోదును కనీసం 10 శాతం పెంచేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభం అయ్యే నాటికి విద్యాలయ ప్రాంగణాలు, తరగతి గదులు పరిశుభ్రంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశం అనంతరం ప్రధానోపాధ్యాయులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు గోపాల్, హైమద్ పాషా, విటవ్వ, ఎంఆర్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే కవితపై రఘునందన్ విమర్శలు

**శంకర్ పల్లి ఏ పార్లమెంట్ పరిధిలో ఉందా తెలుసా రఘునందన్**

**తెలంగాణ రక్షణ సేన నాయకులు బాలయ్య, దయాకర్ రెడ్డి**




ఇది కద నిజం ,హైదరాబాద్ :

బీఆర్ఎస్ తో కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మెదక్ ఎంపీ రఘునందన్ రావు టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవితపై విమర్శలు చేశారని మెదక్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎం. బాలయ్య, టీఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్ చార్జి దయాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ కార్యాలయంలో మెదక్ జిల్లా నాయకులతో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. పటాన్ చెరు ఎమ్మెల్యేతో కలిసి ఎంపీ రఘునందన్ ఒకే కారులో వెళ్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసిన విషయం రాష్ట్రమంతా చూసిందన్నారు. ఇది మ్యాచ్ ఫిక్సింగ్ కాదా అని ప్రశ్నించారు. జహీరాబాద్ ఏ నియోజకవర్గంలో ఉందో తెలియదా అని కవితను ప్రశ్నిస్తున్న రఘునందన్ తన పార్లమెంట్ పరిధిలోకి రాని శంకర్ పల్లి లో ఎక్స్ ప్రెస్ రైల్ హాల్టింగ్ కోసం ఎందుకు లెటర్ రాశారని.. కేంద్ర రైల్వే శాఖ హాల్టింగ్ ఇస్తే అది తన ఘనతగా ఎందుకు ప్రచారం చేసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న జహీరాబాద్ ప్రజలకు ఏ అవసరం వచ్చినా జిల్లా కేంద్రానికే వస్తారని.. సంగారెడ్డికి ఎంపీగా రఘునందన్ రావు ఉన్నారనే విషయం ఆయన గుర్తుంచుకోవాలన్నారు. హైదరాబాద్ -- ముంబయి రైల్వే మార్గాన్ని సంగారెడ్డి, జహీరాబాద్ మీదుగా వేసి ఉంటే ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధికి దోహదం అయ్యే అవకాశాలున్నాయని గుర్తు చేశారు. అలా కాకుండా తాండూరు మీదుగా రైల్వే లైన్ పోతున్నా అన్ని అంశాలపై మాట్లాడే ఎంపీ ఎందుకు మాట్లాడలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జహీరాబాద్ కు బుల్లెట్ ట్రైన్ రప్పించడానికి రఘునందన్ రావు సహకరించపోతే తమ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల కవితతో కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసి తామే వినతిపత్రం ఇచ్చి పోరాడుతామన్నారు.

**టీఆర్ఎస్ పుట్టకముందే మున్సిపాలిటీ గెలిచింది**

టీఆర్ఎస్ పార్టీ పుట్టకముందే ఉద్యమ సంస్థగా ఎన్నికల్లో పోటీ చేసి ఒక మున్సిపాలిటీతో పాటు 42 కౌన్సిలర్ స్థానాలను గెలుచుకుందని పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్ చార్జీ దయాకర్ రెడ్డి అన్నారు. టీఆర్ఎస్ ఎక్కడుందని ప్రశ్నిస్తున్న రఘునందన్ కు మొన్న పెద్ద సంఖ్యలో తరలివచ్చిన సంగారెడ్డి ప్రజలే సమాధానం చెప్పారని అన్నారు. కవిత పర్యటనకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావడాన్ని చూసి తట్టుకోలేకనే మెదక్ ఎంపీ అవాకులు, చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. మెదక్ ఎంపీగా ఉండి ఆయన పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఎన్ని స్థానాల్లో గెలిచిందో చెప్పాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఓటమికి నైతిక బాధ్యత వహించి ఎంపీ రఘునందన్ రాజీనామా చేస్తే కల్వకుంట్ల కవిత సాధారణ కార్యకర్తను ఆయనపై పోటీకి నిలబెట్టి గెలిపిస్తారని సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మలతో పెద్ద ఎత్తున మహిళలను భాగస్వాములను చేసిందే కవిత అని గుర్తు చేశారు. రఘునందన్ ఎంత మంది కార్యకర్తలను గెలిపించారో చెప్పాలన్నారు. బీజేపీలో పదవులు ఆశించే కవితపై రఘునందన్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు.

లాయర్ గా ఫీజు తీసుకుని దొంగల తరపున వకాలత్ తీసుకుని మాట్లాడినట్టే రాజకీయంగానూ రఘునందన్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకుల తరపున వకాలత్ తీసుకుని మాట్లాడుతున్నారని అన్నారు. రఘునందన్ రావు వందశాతం కాంప్రమైజింగ్ పాలిటిక్స్ చేస్తున్నారనే విషయం మెదక్ జిల్లా ప్రజలందరికీ తెలుసన్నారు. లాబీయింగ్ పాలిటిక్స్, బ్లాక్ మెయిలింగ్ పాలిటిక్స్, డబ్బు సంచులకు అమ్ముడుపోయే రాజకీయాలకు ఇకనైనా ముగింపు పలికితే మంచిదనే విషయం మెదక్ ఎంపీ గుర్తించాలన్నారు. నోరు ఉందని పెద్ద గొంతుతో మాట్లాడితే మెదక్ ఎంపీ అవినీతిపై డెయిలీ సీరియల్ మాదిరిగా ప్రెస్ మీట్ లు పెట్టి బయట పెడుతామని హెచ్చరించారు.

## ఫీజుల నియంత్రణ చట్టం కోసం టీఆర్ఎస్ పోరుబాట






- **చట్టం తేవాలని డిమాండ్ చేస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ముట్టడి**
- **వందలాది మంది తెలంగాణ రక్షణ సేన కార్యకర్తల అరెస్ట్**

ఇది కద నిజం,హైదరాబాద్ :

కార్పొరేట్ స్కూల్స్ ఫీజుల దోపిడీని అరికట్టేందుకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పోరుబాట పట్టింది. ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కార్పొరేట్ స్కూల్స్ విద్యార్థుల టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు లక్డీకాపూల్ లోని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ను ముట్టడించారు. గంటకు పైగా స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ గేట్ ముందు బైఠాయించి ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ ఒక్కసారిగా వంద శాతం నుంచి 150 శాతం వరకు ఫీజులు పెంచి విద్యార్థుల తల్లిదండ్రులపై పెను భారం మోపాయని.. అయినా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ కు కొమ్ము కాస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి అండతోనే తల్లిదండ్రుల రక్తాన్ని తాగుతున్నాయని ఆందోళన



వ్యక్తం చేశారు. వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఫీ రీయింబర్స్ మెంట్ పథకానికి మంగళం పాడేందుకు తీసుకువచ్చిన జీవో నం.7ను రద్దు చేయాలని కోరారు. రూ.11 వేల కోట్ల ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**తీవ్ర ఉద్రిక్తత**

వందలాది మంది తెలంగాణ రక్షణ సేన నాయకులు, కార్యకర్తలు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ను ముట్టడించడంతో లక్డీకాపూల్ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆందోళన చేస్తున్న టీఆర్ఎస్ నాయకులను పోలీసులు చెదరగొట్టే ప్రయత్నం చేయడంతో నాయకులు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఆఫీస్ గేట్లు ఎక్కి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీఆర్ఎస్ నాయకుల ఆందోళనతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఆందోళన చేస్తున్న నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి నాంపల్లి, నారాయణగూడ, సైఫాబాద్, బండ్లగూడ, గోషామహల్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. అరెస్ట్ చేసే క్రమంలో జరిగిన తోపులాటలో పలువురు మహిళా నాయకులు గాయపడ్డారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
బుధవారం 10-06-2026

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు

## సంతోష్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఆసిఫ్ హెచ్చరిక



ఇది కద నిజం,సంతోష్ నగర్: గత మూడు వారాలుగా నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 30 మంది ప్రతివాదులను IX అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం ముందు హాజరుపరిచినట్లు సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఆసిఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. కేసు విచారణ అనంతరం న్యాయస్థానం నిందితులకు కఠిన శిక్షలు ఖరారు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఇందులో ఒక ప్రతివాదికి 15 రోజులు, నలుగురు ప్రతివాదులకు తలా 7 రోజులు, ఒకరికి 4 రోజులు, మరియు మరొక ప్రతివాదికి 2 రోజుల చొప్పున మొత్తం ఏడుగురు ప్రతివాదులకు జైలు శిక్షలు విధించినట్లు వెల్లడించారు. మిగిలిన ప్రతివాదులకు భారీ జరిమానాలు విధించడంతో పాటు సామాజిక సేవ చేయవలసిందిగా కోర్టు ఆదేశించిందని తెలిపారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా ట్రాఫిక్ పోలీసులు రాత్రింబవళ్లు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారని, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ దొరికితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. వాహనదారులు ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు. తద్వారా తమ ప్రాణాలతో పాటు రహదారిపై ప్రయాణించే ఇతర వాహనదారుల, పాదచారుల ప్రాణాలను కూడా కాపాడవలసిందిగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల తరపున ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బాసరలో విషాదం

## గంగాస్నానానికి వెళ్లి ముగ్గురు అన్నదమ్ములు గల్లంతు




ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జూన్ 9: నిర్మల్ జిల్లా బాసరలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సికింద్రాబాద్‌కు చెందిన చంద్రశేఖర్, మల్లేష్ కుమార్, రాంచందర్ అనే సొంత అన్నదమ్ములు సరస్వతి అమ్మవారి దర్శనం కోసం బాసరకు వచ్చారు. దర్శనానికి ముందు గంగాస్నానం చేసి మొక్కులు చెల్లించుకోవాలనే ఉద్దేశంతో నదిలోకి స్నానాలు చేయడానికి దిగగా ప్రమాదవశాత్తు నీటిలో ముగ్గురూ గల్లంతయ్యారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. తల్లిదండ్రులు, భార్యలు, పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ కనిపించారు. సమాచారం అందుకున్న అధికారులు, స్థానికులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# కొమురం భీమ్ విగ్రహ ఆవిష్కరణకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు ఘన స్వాగతం

**ఇది కద నిజం న్యూస్ చర్ల, జూన్ 9**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కేశపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన కొమురం భీమ్ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చర్ల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన వీరుడు కొమురం భీమ్ సేవలను స్మరించుకున్నారు. గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కొమురం భీమ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి ఆయన చూపిన మార్గం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కిష్టారం గనుల సమస్యలపై ఎల్ హెచ్ పి ఎస్ సింగరేణి అధికారికి వినతిపత్రం"



సత్తుపల్లి, ఆర్ సి,జూన్ 9(ఇది కద నిజం న్యూస్): కిష్టారం బహిరంగ గనిలో జరుగుతున్న పేలుళ్ల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నివారించడంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు మంగళవారం సత్తుపల్లి సింగరేణి ప్రధాన అధికారికి వినతిపత్రం అందజేశారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు నందు నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కుషాల్ నాయక్, పందు నాయక్ తదితరులు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి గనులు వస్తే స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని ఆశించినప్పటికీ ఆశించిన స్థాయిలో అవకాశాలు కల్పించడం లేదన్నారు. గనులు, మట్టి తొలగింపు పనులను నిర్వహిస్తున్న కాంట్రాక్టు సంస్థలు ఇతర రాష్ట్రాల కార్మికులను నియమించుకుంటున్నాయని ఆరోపించారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే మరిన్ని కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. సత్తుపల్లి ప్రాంతంలో బొగ్గు ఉత్పత్తి ప్రధానంగా బహిరంగ గనుల ద్వారానే జరుగుతున్నందున సంస్థల సామాజిక బాధ్యత నిధులతో ప్రభావిత గ్రామాలు, పట్టణాలను అభివృద్ధి చేయాలని కోరారు. కిష్టారం బహిరంగ గనిలో పరిమితికి మించి పేలుళ్లు నిర్వహించడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. గ్రామాల్లో ఇళ్లకు నష్టం వాటిల్లే ప్రమాదం, వ్యవసాయ భూములు బీడుగా మారే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

అందువల్ల ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న అంశాలపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.


# జిల్లాలో రెండు డీసీసీబీ శాఖల ప్రారంభం"

## సందడి చేసిన మంత్రులు తుమ్మల,పొంగులేటి"

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ"



ఖమ్మం,జూన్ 9(ఇది కద నిజం) న్యూస్: జిల్లాలో సహకార బ్యాంకింగ్ సేవలను మరింత విస్తరించే దిశగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద, నేలకొండపల్లి మండలం చెరువుమాదారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) శాఖలను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ప్రారంభించారు.



ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రైతులు, మహిళా సంఘాలు, చిన్న వ్యాపారులకు ఆర్థిక సేవలు మరింత చేరువ కావడంలో సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను విస్తరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అనంతరం నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను మంత్రులు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కార్యక్రమాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్మన్ పోకబత్తిని అనిత, ఖమ్మం అర్బన్ డీసీసీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీపై మంత్రి పొంగులేటి హామీ

- టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై స్పందించిన మంత్రి
- కలెక్టర్, డీఈవోలకు సూచిస్తానని వెల్లడి



ఖమ్మం,జూన్09(ఇది కద నిజం) న్యూస్: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ - హెచ్ - 2843) ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 % ఫీజు రాయితీ కల్పించాలని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ స్థానిక ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో మంగళవారం వినతిపత్రం సమర్పించింది. దీనిపై స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్, డీఈవోలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రాన్ని కలెక్టర్ కు పంపాల్సిందిగా తన వ్యక్తిగత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.

జర్నలిస్టుల్లో చాలామంది పేదలు, మధ్యతరగతి వర్గానికి చెందినవారని, చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రంలో పేర్కొంది. అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు కాబట్టి వారిని అవకాశం ఉన్న మేరకు ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉన్నదని జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు సామాన్యునికి అందుబాటులో లేవని అన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు తమ పిల్లలను చదివించుకోవటం భారం అవుతోందని పేర్కొన్నారు . ప్రతీ ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో సెక్షన్ కు నలుగురు చొప్పున పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునే అవకాశం కల్పించాలనే నిబంధన ఉన్నా ఏ ఒక్కచోటా ఇదీ సక్రమంగా అమలు అవుతున్న దాఖలాలు లేవన్నారు. పేద, మధ్యతరగతి వర్గానికి చెందిన జర్నలిస్టుల పిల్లల విషయంలోనైనా ఇదీ అమలయ్యేలా చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రతీ ప్రైవేటు, కార్పొరేటు పాఠశాల, కళాశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చేలా... సమాచార శాఖ మంత్రిగా ప్రభుత్వం తరపున ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరడంతో ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రభుత్వం నుంచి తగు ఆదేశాలు జారీ చేయిస్తానని మంత్రి స్పష్టతనిచ్చారు. మంత్రికి వినతిపత్రం సమర్పించిన వారిలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు మారెడ్డి నాగేందర్ రెడ్డి, మధుశ్రీ, జానీపాష, యాకేష్, గణేష్, పెండ్ర అంజయ్య, కొమిరె నాగేశ్వరరావు, అర్షద్, ఫయాజ్, యాకూబ్ పాష, శరత్, యూసుఫ్, యాస లక్ష్మారెడ్డి, డి. రవికుమార్, కొరకొప్పుల రాంబాబు, కరణబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలకు ఆర్యవైశ్య మహాసభ ఆహ్వానం



సత్తుపల్లి, ఆర్ సి,జూన్ 9(ఇది కద నిజం) న్యూస్ : హైదరాబాద్‌లో ఈ నెల 12న నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఆర్యవైశ్య ప్రజాప్రతినిధుల అభినందన సభ, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆర్యవైశ్య మహాసభ నాయకులు ఆహ్వానించారు. దమ్మపేట మండలంలోని గండుగులపల్లి గ్రామంలో మంగళవారం మంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో హైదరాబాద్ చంపాపేటలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పసుమర్తి చందర్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దారా రమేష్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసి కార్యక్రమ విశేషాలను వివరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, పులిపాటి ప్రసాద్, కార్యదర్శి పెండ్యాల విజయభాస్కర్, రాజకీయ వ్యవహారాల కమిటీ ఉపాధ్యక్షుడు నూకల శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేష్‌కుమార్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు గంగిశెట్టి గంగాధర్ జగదీశ్‌కుమార్, పాల్వాయి వెంకటేశ్వరరావు, చారుగుండ్ల నరసింహమూర్తి, దారా మల్లికార్జునరావు, మాశెట్టి వరప్రసాద్, డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి, వజినేపల్లి చక్రధర్‌రావు, పసుమర్తి గోపాలరావు, పాల్వాయి సీతయ్య, గుండు ఉమా, కాజా చక్రధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 5న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం"



పెనుబల్లి, జూన్ 9(ఇది కద నిజం) న్యూస్ : శ్రీ రాజసాయి మందిరం ఆధ్వర్యంలో జెన్నారెడ్డి విజయ జ్ఞాపకార్థం కాకినాడ కు చెందిన శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జెన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి తెలిపారు. ఈ శిబిరం జూలై 5న ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పెనుబల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

శిబిరంలో అర్హులైన కంటి జబ్బుల బాధితులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా కంటి శుక్లాల (ముత్యబిందు) శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

ఈ కార్యక్రమాన్ని చెర్లెస్, శ్రీమతి నీలపు ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 98667 10909, 90070 92883 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# పత్రికారంగ అభ్యున్నతికి ఏడాది సేవలు

## ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్‌కు అభినందనల వెల్లువ



లింగంపల్లి (ఇది కద నిజం): ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకున్న సీనియర్ జర్నలిస్టు ఆలపాటి సురేష్ కుమార్‌కు జర్నలిస్టు సంఘాలు, మీడియా ప్రతినిధులు, ప్రజా సంస్థల నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తన పదవీకాలంలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి నైపుణ్యాల పెంపు, విలువలతో కూడిన జర్నలిజం ప్రోత్సాహం, మీడియా రంగ ఆధునికీకరణకు విశేష కృషి చేశారని పలువురు కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు శిక్షణా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు మీడియా రంగ అభివృద్ధికి పలు వినూత్న కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.

భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పత్రికారంగానికి మరింత సేవలందిస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ ఆలపాటి సురేష్ కుమార్‌కు శుభాభినందనలు తెలిపారు.

# బాధితులను ఆదుకుంటాను.

## నారా లోకేష్.



విశాఖపట్నం జూన్ 9(ఇది కద నిజం) :విశాఖలో సెవెన్ హిల్స్ ఆసుపత్రికి వచ్చిన స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఐసీయూలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించి ఆదుకుంటామని ధైర్యం ఇచ్చారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నసూరిబాబు, పైడిరాజు, పి.శ్రీనివాసరావుకుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి నారా లోకేష్ హా మీ ఇచ్చారు.భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని చెప్పిన మంత్రి లోకేష్ అన్నారు. అక్కడ పరిస్థితులను వైద్య సదుపాయాలను, నారా లోకేష్ కు వంగలపూడి అనిత, భూపతిరాజు శ్రీనివాసవర్మలు వివరించారు.